క్లుప్తంగా

పదిలో 'నాగుర్జున' విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ గ్రేడ్లు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వనస్థలిపురం: పదవ తరగతి ఫలితాల్లో నాగార్జున విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మరోసారి తమ సత్తా చాటారాని ఆ విద్యాసంస్థల అకడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్ తెలిపారు. జీపీఏ 10కి 10 పాయింట్లు 50 మంది విద్యార్థులు, 9.8 పాయింట్లు 72 మంది, 9.7 పాయింట్లు 73 మంది, 9.5 పాయింట్లు 71 మంది, 9.0 పాయింట్లకు మించి 458 మంది సాధించారని ఆయన తెలిపారు. మంగళవారం వనస్థలిపురం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో 10 పాయింట్లు సాధించిన విద్యార్థులను యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో నాగార్జున పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఇన్‌చార్జిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

కందుకూరు: చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి కోరారు. మంగళవారం సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల, ఊట్లపల్లి గ్రామాల్లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఫార్మాసిటీని రద్దు చేసి రైతులకు తిరిగి భూములు అప్పగిస్తామని అబద్ధాలు చెప్పిందన్నారు. తిరిగి మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు వస్తున్నారని, వారిని నిలదీయాలన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు టి ఇందిరదేవేందర్, డైరెక్టర్ పి ఆనంద్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్తాచాటిన సర్కారు విద్యార్థులు

- మహేశ్వరంలో 81శాతం ఉత్తీర్ణత
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం, అభినందనల వెల్లువ



సాయిచరిత 9.8 /10



అందె పూజిత 9.7 /10



దివ్య 9.7/10



సోబియా 9.7 /10

మహేశ్వరం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి 737 మంది ఎగ్జామ్స్ రాయగా 597 మంది ఉత్తీర్ణులయ్యారు. 16 పాఠశాలలు కలిపి 81 శాతం ఉత్తీర్ణత వచ్చిందని మండల విద్యాధికారి కృష్ణ పేర్కొన్నారు. వీరిలో మహేశ్వరం మోడల్‌కు చెందిన సాయిచరిత 9.8, రావిర్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అందె పూజిత 9.7, దివ్య 9.7 నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సోబియా 9.7 గ్రేడ్లు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లెలగూడ పాఠశాలలో 78 శాతం ఉత్తీర్ణత

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో 78 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు ఏ కృష్ణయ్య తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 256 మంది పరీక్ష రాయగా 200 మంది ఉత్తీర్ణులయ్యారని, వీరిలో ఆకుల వంశీవర్ధర్, తాళ్లపల్లి కీర్తనలు 10/10 జీపీఏ సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు సన్మానించి అభినందించారు.



కార్తీక్ జెన్ని 9.8/10



శ్రీకాంత్ 9.7/10



గిరీశ్వర్ 9.5/10



ఎం.వనజ 9.5/10

విక్టోరియా మెమోరియల్ స్కూల్‌లో..

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ మండల కేంద్రంలోని విక్టోరియా మెమోరియల్ స్కూల్లో పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. 94 మంది పరీక్షలు రాయగా 85 ఉత్తీర్ణులయ్యారని, 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వడ్డేపల్లి ప్రభుదాస్ తెలిపారు.



ఎన్. లహరి 9.5/10



టి. గాయత్రి 9.5/10



కే. శ్రీజ 9.3/10



కే. మానస 9.2/10



ఆర్. మున్నా 9.2/10



వి. నందు 9.0/10

'పది'లో కందుకూరు పాఠశాల విద్యార్థుల ప్రతిభ



కె శివనందిని (9.8/10)



జె ప్రజ్వల (9.8/10)



టి అరుణజ్యోతి (9.8/10)



అండేకార్ అక్షిత (9.8/10)



ఎన్ స్రవంతి (9.8/10)



ఎం దీక్షిత (9.8/10)

కందుకూరు: పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా మండల పరిధిలో ఇద్దరు విద్యార్థినులు 10/10 జీపీఏ మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. మండలంలో మొత్తం 11 ప్రభుత్వ, కస్తూర్బా, మోడల్ స్కూల్, 2 ఎంజేపీటీబీసీ, ఒక ఎస్సీ గురుకుల, ఎస్టీ గురుకుల పాఠశాలలతో పాటు నాలుగు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 21 పాఠశాలల్లో 994 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 877 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 590 మందికి 496 ఉత్తీర్ణులయ్యారు. మోడల్ స్కూల్ 93శాతంతో ప్రథమ, 92తో మీర్‌ఖాన్‌పేట జెడ్పీ పాఠశాల, 90 శాతంతో ఆకులమైలారం జెడ్పీ పాఠశాల, కందుకూరు బాలికల పాఠశాలలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

హుడాకాంప్లెక్స్: రాష్ట్ర ప్రజలకు బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటారని, పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సరూర్‌నగర్ డివిజన్ మహిళా సంఘం, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కేసీఆర్ తెలంగాణపై ఒక విజన్ ఉన్న నాయకుడని, అన్ని రంగాలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి విజయవంతంగా నడిపిన ఏకైక నాయకుడన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వానికి రాష్ట్రంపై ఎలాంటి అవగాహన లేకుండా పరిపాలన చేస్తున్నారని, ముఖ్యంగా వేసవిలో త్రాగునీటి ఎద్దడిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని, సంక్షేమ పథకాలు అటకెక్కాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమస్యలపై పార్లమెంటులో గళం విప్పాలంటే ఖచ్చితంగా బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



హుడాకాంప్లెక్స్: ఆత్మీయ సమ్మేళనంలో సబితారెడ్డి

మహేందర్ యాదవ్, లోకసాని కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

నీళ్ల లేక జనాలు గోస పడుతున్నారు

బడంగ్‌పేట్: నీళ్ల లేక ప్రజలు గోస పడుతుంటే పట్టించుకోకుండా మార్పు తెస్తామంటూ మాట్లాడుతున్నారని, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడి ప్రజలను మోసం చేస్తున్నారని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి ఘటుగా విమర్శలు చేశారు. మంగళవారం అల్మాస్‌గూడలో ఎమ్మెల్యే పర్యటించారు. త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ పల్లెటూళ్లతో పాటు పట్టణాల్లో మంచినీటిపై ఫిర్యాదులు వచ్చినా ప్రభుత్వం రివ్యూ చేయదు, పట్టించుకోదని అగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థినికి సన్మానం

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరు మోడల్ స్కూల్‌లో చదివి ఉత్తమ ప్రతిభ కనమరిచిన విద్యార్థులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.ప్రభాకర్‌రెడ్డి, ఎండీ అప్జల్‌బేగ్ మంగళవారం సన్మానించి అభినందించారు. గ్రామానికి చెందిన విద్యార్థులు పి ప్రణవి, నాగేశ్, రక్షిత, విద్య, గీతిక, ఎండీ ముదస్సిర్‌బేగ్‌లనుశుభాకాంక్షలు తెలిపారు.



ప్రణవిని సన్మానిస్తున్న నాయకులు